# నల్లకుంటలో కాలేరుకు బ్రహ్మరథం



మోడల్ ఈవీఎంలో కారు గుర్తుకు ఎలా ఓటువేయాలో వివరిస్తున్న కాలేరు

అంబర్‌పేట, నవంబర్ 25 : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు నల్లకుంట డివిజన్‌లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. డివిజన్ నుంచి భారీ మెజార్టీ ఇస్తామని భరోసా ఇచ్చారు. ఎన్నికల ప్ర చారంలో భాగంగా కాలేరు శనివారం డివిజన్‌లోని ఇందిరానగర్, న్యూ ఇందిరానగర్, శివాలయం, సె యింట్ హన్నాస్ లేన్ తదితర ప్రాంతాలలో తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ మళ్లీ అధికారులోకి వచ్చిన వెంటనే గ్యాస్ సిలిండ్‌ను రూ. 400లకే ఇస్తుందని చెప్పారు. సౌభాగ్యలక్ష్మి కింద తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.3వేలు ఇస్తుందని చెప్పారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, మహిళలు హారతులు పట్టి ఆహ్వానిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ వనం రమేశ్, డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, నాయకులు బిల్డర్ ప్రవీణ్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా గంగపుత్ర సంఘం నాయకుల మద్దతు కోరుతున్న కాలేరు వెంకటేశ్



బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో అందజేసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాలేరు వెంకటేశ్



న్యూఇందిరానగర్‌లో ప్రచారం చేస్తున్న కాలేరు వెంకటేశ్, వనం రమేశ్ తదితరులు

**Format C-1**
**(for Candidate to publish in Newspapers, TV)**

**Declaration about Criminal Cases**

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **K. VENKATESHAM** H.No. 2-3-18/12 TULASI-NAGAR COLONY, GOLNAKA,AMBERPET, HYDERABAD

Name of political party: **"BHARAT RASHTRA SAMITHI"**

(Independent candidate should write “Independent” here)

Name of Election: **GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**

*Name of Constituency: **59 – AMBERPET**

**I K. VENKATESHAM** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of the Court | Case No and dated | Status of Case (s) | Section (s) of Acts Concerned and brief description of offence |
|---|---|---|---|---|
| 1. | Not yet allotted | FIR No 251/2023 PS Kacheguda, Hyderabad, Date: 12/10/2023 | Pending | U/s 188,171-E of IPC and sec 3 r/w 7 of Religious institutions (Prevention of Misuse) Act 1998. Alleged that on 12-10-2023 one meeting organized at AKM High School, Kachiguda, Hyderabad. Arranged Food in which I have attended the meeting violating the model code of conduct. My name reported as A3 in the complaint. |
| NIL | NIL | NIL | NIL | NIL |
| NIL | NIL | NIL | NIL | NIL |

**(B) Details about cases of conviction for criminal Cases**

| Sl. No. | Name of the Court & date(s) of order (s) | Description of offence(s) & Punishment Imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| N/A | N/A | N/A | N/A |

* In the case of election to council of States or election to Legislative council by MLAs/ mention the election concerned in the place of name of constituency

Sd/- **K. VENKATESHAM,**
Signature of Candidate

## బీఆర్‌ఎస్‌లోకి చేరికలు..



నల్లకుంట డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తట్ట కరుణాకర్, యూత్ కాంగ్రెస్ సిటీ జనరల్ సెక్రటరీ ఎం.సతీశ్ తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, నాయకులు టీఆర్టీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. – అంబర్‌పేట, నవంబర్ 25

## కాలేరుకు ఓయూ జేఏసీ నాయకుల మద్దతు



ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు ఓయూ జేఏసీ నేతలు తమ మద్దతు తెలిపారు. ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఎల్చాల దత్తాత్రేయ, నాయకులు అనిల్ ఎలగంధుల ప్రజాపతి, నారందాస్ మనీష్, బొమ్మకంటి సత్యపాల్, పి.కిశోర్, బీఆర్‌ఎస్ నేత పి.గెల్వయ్య తదితరులు మాట్లాడుతూ.. అంబర్‌పేటలో కాలేరు వెంకటేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు అన్ని వర్గాల ప్రజల కృషి చేయాలని అన్నారు. – అంబర్‌పేట, నవంబర్ 25

## కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ప్రచారం



గోల్నాక డివిజన్‌లో ఇంటింటికీ బొట్టు కార్యక్రమం ముమ్మరం చేశారు. శనివారం గంగానగర్, మారుతీనగర్ తదితర ప్రాంతాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ఆయన సతీమణి, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ, స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్యగౌడ్‌తో కలసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. – గోల్నాక, నవంబర్ 25



అంబర్‌పేటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఓటువేయాలని బీఆర్‌ఎస్ సీనీయర్ నాయకుడు శ్రీకాంత్‌ముదిరాజ్ అన్నారు. నింబోలి అడ్డా, తదితర ప్రాంతాల్లో శనివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత నలుగున్నర ఏండ్లలోనే ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అంబర్‌పేటలో కోట్లాది రూపాయలు వెచ్చించి అంబర్‌పేటను అభివృద్ధి చేశాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓం ప్రకాశ్‌యాదవ్, శాంతి, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

– కాచిగూడ, నవంబర్ 25